ప్రజాశక్తి

బుధవారం 26 మార్చి 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

పొలంలో ఆరబెట్టిన బర్లీ పొగాకు

కొనేవారు రాక..!

- దిక్కుతోచని స్థితిలో బర్లీ పొగాకు రైతులు
- నష్టాలు తప్పవని ఆవేదన

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఈ ఏడాది రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లభించడం లేదు. అందుకు గల కారణాలను పరిశీలించి రైతులకు మేలు చేయాల్సిన అధికారులు విజన్ రూపకల్పనలో ఉన్నారు, ప్రజాప్రతినిధులు అన్ని రోగాలకు ఒకే మందు అన్నట్లుగా ఏ అంశం ముందుకొచ్చినా గత ప్రభుత్వంపైనే నెపం వేసి తప్పించుకుంటున్నారు. రైతులు తీవ్ర మనస్తాపంతో ఉన్నారు. ఒకప్పుడు తెల్ల బంగారంగా పిలువబడిన పత్తి పంట ఛీడ పీడలను తట్టుకోలేక పోతుంది. దీంతో రైతులు భారీగా నష్టాలు వచ్చాయి. దీంతో రైతులు పత్తి సాగును మానేశారు. మిరప సాగుకు పట్ల మొగ్గుచూపుతున్నారు. అధిక పెట్టుబడులు పెట్టి మిర్చి సాగు

▶ 3లో

ధరలు లేక..పెట్టుబడులు రాక..

- దిగజారుతున్న మిర్చి ధరలు
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఓ వైపు ప్రకతి వైపరీత్యాలు, మరోవైపు తెగుళ్ల మధ్య రైతులు మిర్చి సాగు చేపట్టారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట ప్రస్తుతం కోత దశకు చేరింది. ఎంతో ఆశతో మొదటి విడత కోతలు కోశారు. కల్లాల్లో ఆరబోసి విక్రయానికి సిద్ధం చేశారు. మార్కెట్‌లో ధర ఆశాజనకంగా లేకపోవడంతో సతమత మవుతున్నారు. అప్పులు చేసి సాగు చేసిన పంట చేతికొచ్చే సమయానికి ధర తక్కువగా ఉండడంతో రైతులు డీలా పడ్డారు. ఈ ఏడాది ఎక్కు మంది రైతులు తేజా రకం మిర్చిని సాగు చేశారు. గత ఏడాది ఇదే నెలలో క్వింటా ధర రూ.17 వేలు ఉంది. ప్రస్తుతం రూ.12వేల నుంచి రూ.13 వేలకు అడుగుతున్నారు. దీంతో రైతులు పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

నియోజకవర్గంలో మిర్చి సాగు ఇలా..

యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం మండలంలో 10,409 ఎకరాలు, పెద్దదోర్నాల మండలంలో 5817 ఎకరాలు, పెద్దారవీడు మండలంలో 454 ఎకరాలు, త్రిపురాంతకం మండలంలో 5767 ఎకరాలు, పుల్లలచెరువు మండలంలో 8098 ఎకరాల్లో ఈ ఏడాది మిర్చి సాగు చేశారు.

ఆందోళనలో అన్నదాతలు..

ఆరుగాలం కష్టించి ఎకరాకు రూ.లక్షన్నర వరకూ పెట్టుబడులు పెట్టి కంటికి రెప్పలా కాపాడుకున్న మిర్చి ధర దిగజారడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వ్యాపారులు కల్లాల వద్దకు వచ్చి మిర్చిని చూసి కొనుగోలు చేయకుండానే వెనుదిరిగి పోతున్నారు. ప్రస్తుతం ఉన్న ధరకు పంటను విక్రయిస్తే భవిష్యత్తులో ధర పెరిగితే ఆర్థికంగా నష్టపోతామనే అయోమయం అన్నదాతల్లో నెలకొంది. దీంతో ఆర్థికంగా ఇబ్బంది లేని రైతులు శీతల గోదాములకు తరలిస్తున్నారు ఆర్థికంగా వెసులుబాటు లేని రైతులు

▶ 3లో

కల్లంలో ఆరబోసిన మిర్చి

జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమావేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమాశానికి ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను కలెక్టర్ వివరించారు.

సమావేశంలో పాల్గొన్న ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఇసుక తరలిస్తున్న టిప్పర్లు

సిపిఎం నాయకులు కృపానందం మృతి

- పలువురు నాయకుల నివాళి
- సంతాపం తెలిపిన సిపిఎం కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కొల్లూరు

కొల్లూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు, సిపిఎం సీనియర్ నాయకులు అమర్తలూరు కృపానందం(85) అనారోగ్యంతో మృతి చెందారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందారు. కృపానందంకు భార్య ఝాన్సీబాయి, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కృపానందనం భౌతిక కాయంపై సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు ఎర్రజెండా కప్పి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. కపానందం మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని వానే పేర్కొన్నారు. కృపానందం అంత్యక్రియలు ఆయన స్వగ్రామైన ఆవులవారి పాలెంలో బుధవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి వేములపల్లి వెంకటరామయ్య తెలిపారు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన కృపానందం చిన్న వయసులోనే కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై సిపిఎంలో సభ్యుడిగా చేరారు. ఎమర్జెన్సీ కాలంలో పోలీసులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసినా సిపిఎం లోనేకొన సాగారు. తన స్వగ్రామమైన ఆవులవారి పాలెంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ పెత్తం దారులు, భూస్వాములు మాలంక

▶ 3లో

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కృపానందం (ఫైల్)

బాపట్లలో 'తముళ్ల' దందా

- అధికారం అండతో ఇసుక అక్రమ రవాణా
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అధికారం అండతో అక్రమార్కులు బాపట్ల నుంచి పెద్దఎత్తున అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారు. కొంతకాలం పాటు విరామం ఇచ్చిన ఇసుక అక్రమార్కులు అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత మళ్లీ రెచ్చిపోతున్నారు. పట్టపగలే వందల ట్రక్కుల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. అయినప్పటికీ జిల్లా అధికార యంత్రాంగం నిస్సహాయస్థితిలో ఉన్నారు. బాపట్ల – చీరాల మధ్యలో జాతీయ రహదారిపై ఇసుక ట్రక్కులు నిత్యం క్యూ కడుతున్నాయి. ఏ ఒక్కరూ వాటిని ఆపే ప్రయత్నమే చేయడం లేదు. అధికారపార్టీ ప్రజాప్రతినిధుల నుంచి వస్తున్న ఒత్తిడి కారణంగా అధికార యంత్రాగం తమ బాధ్యతల నుంచి వైదొలిగినట్లుగా వ్యవహరిస్తున్నారు.

బాపట్ల మండల పరిధిలోని 216 జాతీయ రహదారి బేతపూడి వద్ద ఉన్న మూగ, బధిరుల పాఠశాల వెనుక ఉన్న భూముల నుంచి జెసిబిలతో 30 నుంచి 40 అడుగుల లోతులో పెద్ద పెద్ద గోతులు తీసి ఇసుకను అక్రమంగా టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఇక్కడ నుంచే భారీ ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరిగింది. అక్కడి అసైన్డ్ భూములను కొనుగోలు చేసిన వైసిపి నేతలు ఇక్కడ నుంచి లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అక్రమంగా తరలించి కోట్లాది రూపాయలు వెనకేసుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇసుక అక్రమ రవాణాను ప్రధాన అస్త్రంగా చేసుకొని టిడిపి నేతలు విమర్శలు గుప్పించారు. వైసిపి హయాంలో ఇక్కడ జరిగిన ఇసుక అక్రమ రవాణా వ్యవహారాన్ని ప్రత్యక్షంగా

▶ 3లో

పెరగని పొగాకు ధర

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు వేలం కేంద్రంలో మంగళవారం అత్యధిక ధర కిలో రూ.280 పలికిందని వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. వేలం ప్రారంభం నుంచీ ఇదే ధర ఉండడం విశేషం. వేలం కేంద్రానికి కాకుటూరివారిపాలెం, శివపురం గ్రామాలకు చెందిన 296 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 232 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 64 బేళ్లు వివిధ కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. అత్యధిక ధర కిలో రూ.280, అత్యల్ప ధర కిలో రూ.260, సరాసరి ధర కిలో రూ.275.20 పలికిందని వేలం నిర్వహణాధికారి తెలిపారు.

కొండపి:

స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వేలంలో 346 బేళ్లు కొనుగోలు చేసినట్లు వేలం నిర్వహణ అధికారి జి సునీల్ కుమార్ తెలిపారు. నేతివారిపాలెం గ్రామానికి చెందిన రైతులు వేలానికి 387 బేళ్లను తీసుకొని వచ్చారు. అందులో 346 బేళ్లు కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 41 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.280, కనిష్ఠ ధర కేజీ రూ.250, సరాసరి ధర కేజీ రూ.272.94. వేలంలో 12 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, జంపని

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 010/GP/Misc/2025 **తేది: 24/03/2025**

బాపట్ల జిల్లా, వేమూరు మండలం, అనంతవరం గ్రామపంచాయతీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్‌లో చూపబడిన సామాన్లు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండరు ఈ దిగువ సంతకం చేసిన వారిచే ది. 29-3-2025 తేదీ శనివారం సాయంత్రం 3-00 గం.ల వరకు స్వీకరించబడి, అదేరోజు 4-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండరుకు జతపరచవలెను. ఇతర వివరములకు ఆఫీసు పనిచేయు వేళల యందు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు రూ॥
1.	2025-26 సం॥నకు పబ్లిక్ హెల్త్ సామాన్లు సప్లయి చేయుట	200-00
2.	2025-26 సం॥నకు మంచినీటి పంపుల విడి భాగములు సప్లయి చేయుట	200-00
3.	2025-26 సం॥నకు పిడబ్ల్యుఎస్ సామాన్లు సప్లయి చేయుట	200-00
4.	2025-26 సం॥నకు స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుట	100-00

షరతులు వర్తిస్తాయి : అంతిమ నిర్ణయాధికారము గ్రామపంచాయతీకి కలదు.

సం॥ యం.ఆంజనేయ ప్రసాద్
పంచాయతీ కార్యదర్శి, జంపని

CHANGE OF NAME & D.o.B.

I, DONTHA BALANKAIAH Father of No.16114417H, Rank: Hav, Name: DONTHA ANKAIAH, R/o Village : PENCHIKALAPADU, Post: MOKSHAGUNDAM, Teh: BESTAWARIPETA, Dist: PRAKASAM, State: ANDHRA PRADESH - 523334, have changed my name **DONTHA BALANKAIAH** to **DONTHA BALA ANKAIAH** and Date of Birth from **01-07-1960** to **01-01-1949** as per affidavit dated 25-03-2025 before Public Notary, Giddalur, Prakasam District.

PODILI NAGARA PANCHAYAT

e-procurement Tender Notice Roc.No.21-2025-E1, Dt: 25-03-2025
NIT. No.21/2024-25 to 22/2024-25 (Two Works Only)
BPS-2019 & LRS-2020 Funds Rs.8.74Lakhs

Further details can be seen at 'e' procurement Market place in www.apeprocurment.gov.in officer inviting bids Commissioner. Podili Nagara Panchayat. Andhra Pradesh.

Ph: 9154828163

Sd/-XXXXXXXX
COMMISSIONER
PODILI NAGARA PANCHAYAT

గ్రామపంచాయితీ కార్యాలయము,చావలి

ఆర్.ఓ.సి.నెం.13/2025, టెండరు ప్రకటన **తేది:15-03-2025**

బాపట్ల జిల్లా, వేమూరు మండలం, చావలి గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలు లో చూపిన సామానులు సరఫరాచేయుటకు/మనుషుల సర్వీసు కొరకు సీల్డ్ టెండర్లు గ్రామపంచాయితీ కార్యాలయం లో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 30.03.2025 తేది మధ్యాహ్నం 03-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 03-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావతు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావతు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నె.	వివరములు	ధరావత్తు(రు)
1	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200.00
2	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట	200.00
3	2025-26 సం.నకు పంచాయితీకి అవసరమగు స్టేషనరి సామానులు సరఫరా చేయుట	200.00
4	2025-26 సం. నకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టులు(6) మనుషుల సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00
5	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రిషియన్ పోస్టు(1) మనుషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00
6	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై ట్యూబ్ వెల్ మెకానిక్ పోస్టు(1) మనుషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00
7	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై PWS స్కీమ్ ఆపరేటర్ పోస్టు (1)మనిషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100.00
8	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై అవసరమగు మంచినీటి సామాగ్రి సరఫరా కొరకు (1) మనిషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	200.00
9	2025-26 సం.నకు టెండరు పద్ధతిపై అవసరమగు విద్యుత్ సామాగ్రి సరఫరా కొరకు (1) మనుషి సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	200.00

స్థలం: చావలి
తేది: **15-03-2025.**

(సం/-) **A.శ్రీనివాసరెడ్డి,** పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ - చావలి

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A. No: 365/2022
E.P. No:64/2013
O.S.No: 271/1989

Between:
ఏనుగంటి వెంకయ్య (డైడ్) వగైరా
...... పిటిషనర్స్ / డి.హెచ్.ఆర్స్
మరియు
తిరుమల శెట్టి పాపయ్య (డైడ్) వగైరా
...... రెస్పాండెంట్స్/ జె.డి.ఆర్స్

To

4వ రెస్పాండెంటు) జెట్టి తులశమ్మ
భర్త లేటు సుబ్బయ్య, R/o కరువది గ్రామం,
ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు పిటీషనర్స్ పై నెంబర్ %జ్యూ% కి డిక్రీ షరతుల ప్రకారం రిజిస్టరు విక్రయం ప్రతివాదులు / జె.డి. ఆర్స్ నుండి పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. పై నంబరు E.Pలో చనిపోయిన 2వ పిటిషనరు అయిన ఇనగంటి జాలమ్మకు పై నంబర్ పిటిషనులో చూపబడిన 3,4,6 to10 పిటిషనర్స్ వారసులుగా రికార్డు చేయు నిమిత్తం పై నంబరు పిటిషన్ దాఖలు చేయగా సదరు పిటీషనులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిన ను అవి జారీ కాబడి ఉండలేదు. కాబట్టి శ్రీయుత కోర్టు వారి అనుమతితో మీకు పై నెంబరు పిటిషను నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయడమైనది. ఇందు నిమిత్తం మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట 10-04-2025 తేదిన స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకునేది. లేనియెడల పై విషయమును మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

// శ్రీయుత కోర్టు వారి అనుమతితో //

అద్దంకి **ఇట్లు**
తేది: 24-03-2025 **పంచాగ్నుల రమేష్**
పిటిషనర్లు/ డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్
అద్దంకి
సెల్ నెం: 99487 88290

టెండర్ ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయము, తడికలపూడి

బాపట్ల జిల్లా, కొల్లూరు మండలం, తడికలపూడి గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూల్డ్ దాఖల సామాన్లు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది.29.3.25 న ఉదయం 11:00 గంటలకు స్వీకరించబడి అదే రోజు ఉదయం 11:30 గం.లకు హాజరైన టెండర్దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ ధరావత్తులు చెల్లించి రసీదును టెండర్లకు జత చేయవలెను. ధరావతు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల్లో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము.	ధరావతు సొమ్ము
1.	2025-26 సం.నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట,	100
2.	2025-26 సం.నకు పంపు సామాన్లు సరఫరా చేయుట ,	100
3.	2025-26 సం.నకు పిడబ్ల్యూఎస్ సామాన్లు సరఫరా చేయుట,	100
4.	2025-26 సం.నకు మోటారు ఆపరేటర్-1	100

స్థలం: తడికలపూడి
సం// **పి.రాగదీపక్**
గ్రామపంచాయతీ కార్యదర్శి, తడికలపూడి

NOTICE

UNDER ORDER 21 RULE 54(IA)CPC

మహారాజ శ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No. 73/2024
in
OS No.107/2023

Between:-
పోలిశెట్టి భాను వెంకట రమణ ....DHR
మరియు
ముప్పల సుబ్రమణ్యం ......JDR

To

ముప్పల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల EPని మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.04-04-2025న ఉదయం 10.30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది.లేనియెడల మీ పరోక్షమున పిటీషన్ విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది :- 04-04-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు

NOTICE

UNDER ORDER 21 RULE 22 CPC

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No. 7/2025
in
OS No. 182/2022

Between:-
యక్కల రామమోహనరావు ....DHR
మరియు
ముప్పల సుబ్రమణ్యం ....JDR

To

ముప్పల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల EPని మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.04-04-2025న ఉదయం 10.30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున పిటీషన్ విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది :- 04-04-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 114/2024

Between:-
బోడావుల రఘురామయ్య .....వాది
మరియు
కోట శ్రీదేవి వగైరాలు ......ప్రతివాదులు
D2) కోట కనిత్కర్ సాయి S/o లేటు శ్రీనివాసరావు
D3) కోట హేమంత్ సాయి
S/o లేటు శ్రీనివాసరావు All are R/o
కొడవలివారి పాలెం, కారంచేడు మండలం,
బాపట్ల జిల్లా

పై నంబరు గల దావాను మీ పైదాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.04-04-2025న ఉదయం 10-30 ని.ఎలకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టువారిఎదుట హాజరయి మీఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల మీపరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది :- 04-04-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 113/2024

కోమరోలు అలియాస్ కె.ప్రసాద్ ..వాది
వర్సస్
చందలూరి అలియాస్ సిహెచ్.మహేష్ ..ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

చందలూరి అలియాస్ సిహెచ్.మహేష్
తండ్రి బాల గురప్ప, హిందూ,
ప్రైవేట్ ఉద్యోగి, వయస్సు 25సం. లు,
డోర్ నెం.8-57, మొట్టుపల్లి గ్రామం,
కోమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది నీనుండి పరిహారం రాగోరి పైనెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు 26-03-2025 వ తేదీ వాయిదా వున్నది. కావున నీవు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO: 632/2023

పగడాల వెంకటేశ్వర్లు .. వాది
వర్సస్
అగోలు ఆదిశేషులు .. ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

ప్రతివాది) అగోలు ఆదిశేషులు తండ్రి నాగయ్య,
వయసు సుమారు 56 సంవత్సరాలు, హిందూ,
ప్రైవేటు ఎంప్లాయ్, రామాలయం వీధి,
వీరన్న బావి దెగ్గర, గిద్దలూరు టౌన్,
పోస్ట్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీ పై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 26వ తేదీ మార్చి నెల 2025 సం:లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీవకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీపరోక్షము నందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9346513649

స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆక్రమిత స్థలం పరిశీలన

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని రామకూరు గ్రామంలో తన ఇంటి స్థలం ఆక్రమణకు గురైందని పోలిశెట్టి వెంకట సుబ్బా రావు కుమారుడు వంశీకృష్ణ గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు పెట్టుకున్న అర్జీని పంగులూరు మండల తహశీల్దార్ పి.సింగారావు పరిశీలించారు. తహశీల్దార్ సింగారావు, రేణింగవరం ఎస్‌ఐ వినోద్ బాబు, మండల సర్వేయర్ సురేష్ బాబులు మంగళవారం రామకూరులోని స్థలాన్ని కొలిచారు. ఈ స్థలం గ్రామ కంఠంగా నమోదయి ఉన్న ట్లు తహశీల్దార్ తెలిపారు. వంశీకృష్ణ ఇంటి స్థల హద్దు లను అధికారులు చూపించారు. ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో ఇచ్చిన అర్జీ సమస్య పరిష్కారం చేసినట్లు తహశీల్దార్ సింగారావు తెలిపారు.

మహిళలకు అండగా 'శక్తి' యాప్

ప్రజాశక్తి-చీరాల

శక్తి యాప్ మగువలకు అండగా ఉంటూ ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఇంచార్జ్ ఎస్.ఐ హరిబాబు అన్నారు. మంగళవారం శక్తి యాప్‌పై పలు కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు శక్తి బృందాలు శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి పాఠశాల, కళాశాల విద్యార్థులకు, మహిళలకు మంగళవారం విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. చీరాల డిఎస్పీ మోయిన్ సూచనలతో సబ్ డివిజన్ పరిధిలోని పాఠశాల, కళాశాలలు, ప్రధాన కూడళ్ళు, రైల్వే స్టేషన్, బస్టాండ్ ఇతర ముఖ్యమైన ప్రదేశాలను శక్తి బృందాలు సందర్శించి శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత, సేవలు తదితర విషయాల గురించి విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు.

ధరలులేక.. పెట్టుబడులు రాక..

(మొదటిపేజీ తరువాయి)

అయినకాడికి తెగనమ్ముకుంటున్నారు. ధర ఇదే రకంగా కొన సాగితే పెట్టుబడులు కూడా చేతికి రావని వాపోతున్నారు

ముందుకు రావడం లేదు

బయపనేని వెంకట నారాయణ, రైతు, కుందంపల్లి

మూడు ఎకరాల విస్తీర్ణంలో తేజా రకం మిర్చి పంటను వేశాను. రూ.2.30 లక్షల పెట్టుబడి పెట్టా. మొదటి కోత కోసి కల్లంలో ఆరబోశా. విక్రయిద్దామని భావించి గ్రామానికి వచ్చిన వ్యాపారస్తులకు చూపించాను. కాయలను చూసి కొనకుండా వెనుదిరిగి వెళ్లిపోయారు. ఎందుకనో అర్థం కావడం లేదు. అసలు కొంటారో లేదోనని భయంగా ఉంది.

ధరలో కోత విధిస్తున్నారు

పోరా సుబ్బారావు, రైతు, కందంపల్లి

ఎగుమతులు లేవంటూ ధరలో కోత విధిస్తున్నారు. తీసుకెళ్లిన సరకులో సగా నికి సగం రేటు వేశారు. కొంత సరకు రూ.11,000 ధర పలికింది. మా అల్లుడు తీసుకొచ్చిన మిర్చికి రూ.11,500 ధర వేశారు. ఇదే రకం మిర్చిని గతేడాది రూ.17,000 అమ్మాము. కూలీ రేట్లు గతేడాది రూ.300 ఉంటే ప్రస్తుతం రెట్టింపు తీసుకుంటున్నారు.

బాపట్లలో 'తమ్ముళ్ల' దందా

(మొదటిపేజీ తరువాయి)

చూసిన తెలుగు తమ్ముళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వైసిపి నేతలు వేసిన బాటలోనే ఇసుక అక్రమ రవాణాకు శ్రీకారం చుట్టారు. మూగ, బధిరుల పాఠశాల వెనుక మిగిలి ఉన్న భూములను కొనుగోలు చేసి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు.ఇసుక రవాణాకు కోసం రహదారికి మరమ్మతులు చేయించారు. జెసిబిలు మోహరించి పట్టపగలే టిప్పర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. కొన్ని రోజులుగా వందల సంఖ్యలో టిప్పర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. ఇసుక అక్రమ తరలింపుల్లో టిడిపి ప్రజాప్రతినిధులు, నేతలు ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని పాల్గొనవద్దని పార్టీ అధినేత చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టిన ఆ పార్టీ నేతలు తమ అనుచరుల ద్వారా ఇసుక అక్రమ దందాను కొనసాగిస్తున్నారు.

ఇసుక తరలింపు కోసం ఏర్పాటు చేసిన రోడ్డు

సిపిఎం నాయకులు కృపానందం మృతి

(మొదటిపేజీ తరువాయి)

గ్రామానికి చెందిన దళితులను నిరంతరం విడగొట్టి గొడవలు పెడుతున్న నేపథ్యంలో కృపానందం దళితులను ఐక్యం చేసి పెత్తందారులకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం కొనసాగించారు. ఈక్రమంలో అప్పటి కాంగ్రెస్ పెత్తందారులు కపానందంపై హత్యాయత్నానికి పాల్పడ్డారు.తీవ్ర కత్తిపోట్లను తట్టుకొని కృపానందం బయట పడ్డారు.

మండల వ్యవస్థ ఏర్పడిన తర్వాత కృపానందం 1987 నుంచి 92 మధ్య కొల్లూరు మండల మొట్ట మొదటి ఎంపిపిగా పనిచేశారు. ఆ సమయంలో మండల పరిధిలోని ఎస్‌సి భూములకు, సొసైటీలకు ఆయిల్ ఇంజన్లు ఇప్పించారు. పేదల భూముల్లో బోర్లు వేసేందుకు అనుమతులు ఇప్పించారు. జిల్లా పరిషత్ నిధుల ద్వారా మట్టిరోడ్లను గ్రావెల్ రోడ్లుగా ఏర్పాటు చేయించారు. పదవీకాలం తర్వాత కూడా సిపిఎం తెనాలి డివిజన్ కమిటీ సభ్యుడిగానూ అనంతరం కొల్లూరు మండల కమిటీ సభ్యులుగా, చివరి వరకూ సిపిఎం సభ్యుడిగా కొనసాగారు.

నాయకుల నివాళి

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, కార్యవర్గ సభ్యులు టి కృష్ణమోహన్, మండల కార్యదర్శి వేములపల్లి వెంకటరామయ్య, వేమూరు ప్రాంతీయ కార్యదర్శి బిజఅగస్టిన్, మండల కమిటీ సభ్యులు టి సురేష్, పిజనాగమల్లేశ్వరరావు, బి సుబ్బారావు, సీనియర్ నాయకులు అగ్గి రామయ్య, బివికె ప్రసాద్, సిపిఎం దుగ్గిరాల మండల నాయకులు బ్రహ్మం, అరుణ, మాజీ ఎంపిపి కనకాల మధుసూదనరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వినోద్‌కుమార్, సీనియర్ నాయకులు పరిశుద్ధులరావు కృపానందం మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సంతాపం

కామ్రేడ్ కృపానందం మృతిపట్ల సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. కృపానందరం సిపిఎం తెనాలి డివిజన్ కమిటీ సభ్యుడిగా, కొల్లూరు మండల మొదటి ఎంపిపిగా నిజాయతీగా పనిచేసి ప్రజల మన్ననలు అందుకున్నారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం, కూలి పోరాటాలు, పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. కృపానందంకు సంతాపం తెలిపిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి రమాదేవి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు, కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నటరాజ్ తదితరులు ఉన్నారు.

కొనేవారు రాక..!

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు. మిర్చి తెగుళ్లను తట్టుకోలేక పోతుంది. ఫలితాలు నష్టాలు వస్తున్నాయి. అన్ని పంటలకు వైరస్‌లు, తెగుళ్లు ఎక్కువ అయ్యాయి. పురుగుమందులు పనిచేయడం లేదు. పంటలను కాపాడుకునేందుకు రైతులు ఖరీదైన పురుగుమందులు వినియోగిస్తున్నారు. దీంతో రైతులపై వివిధ రూపాల్లో అధిక భారం పడుతోంది.

గతేడాది పొగాకు మంచి ధర పలికింది. దీంతో రైతులు రైతులు విస్తారంగా బర్లీ పొగాకును సాగు చేశారు. సాగు ఖర్చులు పెరిగినప్పటికీ కొద్దిమేర అయినా ఆదాయం వస్తుందనే ఆశతో పొగాకును సాగు చేశారు. సొంత పొలం లేని రైతులు ఎకరానికి రూ.30 నుంచి రూ.40 వేల కౌలు చెల్లించి పొగాకు సాగు చేశారు. ఈ ఏడాది బర్లీ పొగాకును చురుకుగా కొనటం లేదు. గత సంవత్సరం మొదటి విరుపు అడుగు ఆకును క్వింటా రూ.8 నుంచి రూ.10 వేలకు కొనుగోలు చేశారు. ఈ ఏడాది అదే ఆకును రూ.4 నుంచి రూ.5 వేలకు మించి కొనుగోలు చేయడం లేదు. రెండో వలుపు, మూడో వలుపు పొగాకును గత సంవత్సరం క్వింటా రూ.15 వేల నుంచి రూ.18 వేలకు కొనుగోలు చేశారు. ఈ ఏడాదది రూ.10 వేలకైనా కొంటారో లేదో నని రైతులు సందిగ్ధంలో ఉన్నారు. పొగాకు ధరలు ఇంకా పడిపోతాయంటున్నారు. సిగరెట్, బీడీల ధరలు తగ్గలేదు. కంపెనీల లాభాలు తగ్గలేదు. కంపెనీల షేర్ల ధరలు పెరుగుతూనే వున్నాయి. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు లేవు. దీంతో రైతులు వ్యవసాయానికి దూరం అయ్యే పరిస్థితి ఉంది.

పడిపోతున్న పంటల ధరలు

మిర్చి, పొగాకు, శనగలు, ధాన్యం ధరలు గణనీయంగా తగ్గాయి. ఎకరానికి రూ.లక్ష, రూ. రెండు లక్షలకు పైగా పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారు. గిట్టుబాటు ధరలు లేక పోవడంతో ఎకరానికి రూ.50వేలు వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది క్వింటా రూ.20 వేలు పలికిన మిర్చి ధర ప్రస్తుతం రూ.8 నుంచి రూ 13 వేలు మాత్రమే పలుకుతోంది. తెల్ల శనగలు క్వింటా ధర రూ.10 వేల నుంచి రూ 6,500కు పడిపోయింది. ఎర్ర శనగల ధర క్వింటా రూ.7,200 నుంచి రూ 5,600కు పడిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా గిట్టుబాటు ధరలకు పంట ఉత్పత్తులు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

మూడు వారాల క్రితం పర్చూరు ప్రాంతానికి పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ వద్ద పొగాకు రైతులు తమ సమస్యలను మొర పెట్టుకున్నారు. సిపిఎం జిల్లా సిపిఎం కార్యదర్శి సిహెచ్.గంగయ్య ఆధ్వర్యంలో రైతులు, నాయకులు కలిసి ప్రజాసమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పంగులూరులో పొగాకు తగులబెట్టి రైతులు నిరసన తెలిపారు. నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌నేతృత్వంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. పొగాకు బోర్డు, ఐటిసి కంపెనీతో మాట్లాడి పొగాకు రైతుల సమస్య లను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇస్తున్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులకు మాత్రం రైతుల సమస్యలు పట్టడం లేదు. రైతులు తాము పండించిన పంటలకు మద్దతు ధర లేక, కొనేవారు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-బాపట్ల

యువకుడి మృతదేహం

బాపట్ల పట్టణంలోని చిల్లర గొల్లపాలెం రైల్వే ట్రాక్ పక్కన మంగళవారం గుర్తు తెలియని యువకుడి మృతదేహం ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

నిందితులకు జైలు శిక్ష

ప్రజాశక్తి-అద్దంకి

మండలంలోని చక్రాయపాలెం నామ్ రోడ్డు సమీపంలో 2015లో లారీ డ్రైవరును ఆర్టీవో అధికారులమని చెప్పి బెదిరించి చితకబాది రూ.25 వేల నగదు దోచుకెళ్లిన కేసులో నిందితులకు జైలు శిక్ష విధించారు. మంగళవారం అద్దంకి కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సీత తీర్పు ఇచ్చారు. ఇద్దరు నిందితుల్లో ఎ1 అజిత్ కుమార్ సింగ్, ఎ2 దేశిగాని కరుణాకర్‌లకు ఒక సంవత్సరం జైలు శిక్ష, 10 వేలు జరిమానా విధించినట్లు సీఐ సుబ్బరాజు ప్రకటనలో వెల్లడించారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొండపి

పాము కాటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మూగచింతల గ్రామానికి చెందిన పోకూరి పేరయ్య(72) 17వ తేదీ సాయంత్రం 5 గంటల ప్రాంతంలో తాటిచెట్టు ఎక్కుతుండగా పాము కాటు వేసిందని తెలిపారు. చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు.

CHANGE OF NAME & D.o.B.

I, **RAMULAMMA,** Mother of No.**16114417H,** Rank: Hav, Name: **DONTHA ANKAIAH,** R/o Village : **PENCHIKALAPADU,** Post: **MOKSHAGUNDAM,** Teh: BESTAWARIPETA, Dist: PRAKASAM, State: ANDHRA PRADESH - 523334, have changed my name **RAMULAMMA** to **DONTHA RAMULAMMA** and Date of Birth from **01-07-1970** to **01-01-1962** as per affidavit dated 25-03-2025 before Public Notary, Giddalur, Prakasam District.

రాజశ్రీ గౌరవ ఒకటవ అదనపు జిల్లా జడ్జి కోర్టు, కడప

జి.డబ్ల్యు.ఓ.పి. నెం. 24 /2024

మర్రి హిమానీల్, భర్త పందిటి జోసఫ్ థియేడర్ పాల్, తండ్రి లేట్ మర్రి సుధాకర్, వయస్సు 39 సం॥లు, క్రిష్టియన్, నివాసం డోర్ నెం.2/24, సి.యస్.ఐ., కాంపౌండ్, కడప నగరం, వై.యస్.ఆర్. కడప జిల్లా. ...పిటిషనర్

Vs

పందిటి జోసఫ్ థియేడర్ పాల్, తండ్రి లేట్ సుందర్ రావు, వయస్సు 46 సం॥లు, క్రిష్టియన్, నివాసం ఏ.బి.యం., కాంపౌండ్, పొదిలి టౌన్, ప్రకాశం జిల్లా. ...రెస్పాండెంటు

రెస్పాండెంటుకు నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, పై పిటిషనర్ పై కోర్టులో పై దావాను దాఖలు చేసి తన కుమార్తె అయిన మర్రి సుదీప్తికి పిటిషనరును గార్డియన్‌గా నియామకం చేయుటకు అనుమతి కోరుతు పై పిటిషన్ను పై కోర్టు నందు దాఖలు చేయగా, రాజశ్రీ కోర్టు వారు పై నెంబరు గల పిటిషన్ను 09-04-2025వ తేదీకి వాయిదా వేసినారు. కావున పై పిటిషన్లో ఎవ్వరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు నందు 09-04-2025 వ తేదీన ఉదయం 10.30 గం॥లకు స్వతహాగా కానీ, ఖుద్దు న వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో కోర్టు వారు పైన తెలిపిన పిటిషనరుకు అనుకూలముగా పైన తెలిపిన రెస్పాండెంట్‌కు వ్యతిరేకముగా తీర్పు ఇవ్వబడును.

వాయిదా తేది : **09-04-2025**

//కోర్టు ఉత్తర్వుల మేరకు//

జాలా పుల్లయ్య, బి.ఏ., బి.యల్.,
న్యాయవాది, కడప.
సెల్ నెం. **9866873292.**

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, రైలుపేట, రెండవ వీధి. డోర్ నెం.5-65/37 నివాసి అయిన **కోమరు ప్రసాదు గారి కుమారుడు కమలాకర్ గారు** మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ దిగువ షెడ్యూల్ ద్వారా ఆస్తిని ఒంగోలు సబ్‌రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెంబర్లు **5917 ఆఫ్ 2020** మరియు **5918 ఆఫ్ 2020** ద్వారా కొనుగోలు చేసి సంపూర్ణ హక్కులతో అనుభవిస్తున్నారు. సదరు దస్తావేజులకు ఒక లింకు దస్తావేజు ఒంగోలు సబ్‌రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెంబర్ **2759 ఆఫ్ 1990** ను లోగడనే పోగొట్టుకున్నారని సదరు విషయమై అప్పుడే పోలీసు వారికి ఫిర్యాదు ఇచ్చియున్నారనీ, సదరు పోలీసు వారు, సదరు పోయిన దస్తావేజు దొరక లేదని సర్టిఫికెట్ ఇచ్చియున్నారనీ మరియు నా క్లయింట్ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తాకట్టు పెట్టి ఋణము పొంది యున్నారనీ తెలియజేసియున్నారు. ఇప్పుడు నా క్లయింట్ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిపై టేకోవర్ చేసే ఋణము పొందుటకు **LIC Housing Finance Limited,** ఒంగోలు వారికి సంప్రదించి యున్నారని తెలియజేసినారు. ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎవరికైననూ ఏ విధమైన హక్కులు గానీ, సదరు ఋణముపై అభ్యంతరములు గానీ లేదా సదరు పోయిన దస్తావేజు దొరికిన యెడల గానీ, లిఖిత పూర్వకముగా తగిన దస్తావేజులతో ఈ నోటీసు ప్రచురించిన **(15) దినముల** లోపు ఈ క్రింది సంతకం దారును సంప్రదించగలరు. లేని యెడల ఎవరికీ ఏ విధమైన అభ్యంతరములు గానీ, హక్కులు గానీ లేవని సదరు పోయిన దస్తావేజు దొరకలేదని భావించి, మా క్లయింట్ ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిపై **LIC Housing Finance Limited,** ఒంగోలు వారి వద్ద నుంచి ఋణము పొందగలరు మరియు లావాదేవీలను జరుపగలరు. గడువు తర్వాత వచ్చు అభ్యంతరములు నా క్లయింట్‌ను గానీ, తదుపరి జరుగు లావాదేవీలను గానీ, ఋణదాతను గానీ భద్రపరచజాలవని యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్ : ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్‌రిజిస్ట్రార్ యిలాకా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన కొప్పోలు గ్రామ సర్వే నెంబర్ 350 ఆ లో య.11-58 సెంట్లలో ప్లాట్ నెంబర్ 7 లో గల స్థలము మరియు అందులో నిర్మించుచున్న దాబా ఇంటికి హద్దులు

తూర్పు : ప్లాట్ నెంబర్ 6 ఆ స్థలము, **దక్షిణం :** ఖాళీ బోర్డు వారి స్థలము, **పడమర:** 30-00 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** 30-00 అడుగుల వెడల్పు గల రోడ్డు

ఈ హద్దులలోని ఖాళీ స్థలము 4755 చ.అ. లేక 66 గదులు లేక 528 చ.గజములు లేక 443.52 చ.మీ స్థలము మరియు ఇందులో నిర్మించుచున్న RCC దాబా.

ఇట్లు... **చల్లా వెంకటప్పారెడ్డి,** న్యాయవాది,
డోర్ నెం.46-139-63, 2వ లైన్, క్రిష్ణా నగర్,
వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర, సమతా నగర్, ఒంగోలు,
ప్రకాశం జిల్లా. సెల్ : 9848044909

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

సిఎం సహాయనిధి పేదలకు వరం

ప్రజాశక్తి-బాపట్ల

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పిట్టలవానిపాలెం మండలంలో అర్హులైన 5 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన మహమ్మద్ ముజాహిద్ బేగంకు రూ.3 లక్షలు, భవనంవారిపాలెం గ్రామానికి చెందిన ఇంటూరి నాగలక్ష్మి రూ.1,81,877, కొత్తపాలెం గ్రామానికి చెందిన అక్కల సీతామహాలక్ష్మి రూ.51,310, గోకరాజు నల్లిపోయిన వారి పాలెం గ్రామానికి చెందిన కేసన వెంకటేశ్వర్లుకు రూ.21,500, అల్లూరు గ్రామానికి చెందిన ముసలారెడ్డి రూ.15 వేలు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విటల్వానిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అబ్జల్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తరగతి గదుల పరిశీలన

పట్టణంలో మున్సిపల్ హై స్కూలు ప్రాంగణంలో నిర్మాణ దశలో ఉన్న పాఠశాల తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం హై స్కూల్ తరగతి గదులను ఆయన పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం మొదలయ్యే నాటికి తరగతి గదులు పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. నిర్మాణ దశలో ఉన్న తరగతి గదులను పరిశీలించిన వారిలో సర్వ శిక్ష అభియాన్ డిప్యూటీ కలెక్టర్ నాగి రెడ్డి, హై స్కూల్ హెచ్ఎం రాజశ్రీ , పట్టణ పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

స్కాలర్‌షిప్‌కు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-వేటపాలెం

లోటస్ పెటల్ ఫౌండేషన్ నిర్వహించిన జాతీయస్థాయి స్కాలర్‌షిప్‌నకు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎస్.విజయ రేణుక అర్హత సాధించినట్లు సెయింట్ ఆన్స్ కళాశాల సెక్రటరీ వనమా కృష్ణారావు తెలిపారు. మంగళవారం కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ స్కాలర్‌షిప్ క్రింద ఏడాదికి రూ.62,300 చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు లోటస్ పెటల్ ఫౌండేషన్ వారు స్కాలర్‌షిప్‌ను అందజేస్తారని తెలిపారు. షాలర్‌షిప్‌కు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రధాన అధ్యాపకులు కె.జగిదష్ బాబు, ఫస్ట్ ఇయర్ చార్జ్ ఎస్.అమరనాథ్ బాబు, సి.యస్.ఇ విభాగాధిపతి పి.హరిణి తదితరులు పాల్గొన్నారు.

శిశువు ఆపరేషన్‌కు ఎన్ఆర్ఐ విరాళం

ప్రజాశక్తి-రేపల్లె: తుళ్లూరు మండలం రాయపూడికి చెందిన షేక్ మీరాస, అస్మా బేగం దంపతుల నవజాత శిశువు గుండె ఆపరేషన్‌కు మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో ఎన్ఆర్ఐ విరాళం అందించారు. శిశుకు పుట్టుకతో వచ్చిన గుండె జబ్బుకి రమేష్ హాస్పటల్లో ఆపరేషన్ చేశారు. బాధితులు మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను సంప్రదించగా అమెరికాలో స్థిరపడిన ఎన్ఆర్ఐ, రెడ్ క్రాస్ సభ్యుడు జాస్తి అనిరుద్దీన్, జాస్తి హారిక దంపతులు రూ.2 లక్షలు రమేష్ హాస్పటల్ వారికి అందించారు. ఈ సందర్భంగా దాతల్ని మంత్రి సత్యప్రసాద్, డాక్టర్ వసంతం, వీర రాఘవయ్య, రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు, రమేష్ హాస్పిటల్ యాజమాన్యం అభినందించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాచైతన్యయాత్రలో వెలుగు చూసిన సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి సిపిఎం నాయకుల వినతి

ప్రజాశక్తి-వేమూరు

వేమూరు అంబేద్కర్ నగర్ కాలనీలో మంచినీరు, రోడ్లు, వీధి లైట్లు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వి.భూపతి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బి.ఆగస్టీన్ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్‌లో పేదలు మంచి నీటి కోసం అల్లాడుతున్నారన్నారు. కాలనీలో 250 కుటుంబాలు ఉంటే మూడు కుళాయిల ద్వారా అరకొరగా నీళ్లు వస్తున్నాయన్నారు. కాలనీలో నీళ్ల రాక రైల్వే ట్రాక్ దాటి అవతల ధర్మపురం , వినాయక గుడి, రైస్ మిల్లు లాంటి దూర ప్రాంతాలకు వెళ్లి నీళ్ల తెచ్చుకోవాల్సివస్తుందన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని వెంటనే నీటి సమస్యను పరిష్కారం చేయాలని అగస్టీన్ డిమాండ్ చేసారు. కాల్వ కట్ట మీద నివసించే గిరిజనులకు కనీసం రోడ్డు సౌకర్యం లేదని, వీధి లైట్లు కూడా లేక చీకటిలో మగ్గిపోతున్నారని, రాత్రుల్లో పాములు, తేళ్లు తిరుగుతుంటే బయోందోళనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రల వెలుగు చూసిన ఈ సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, మహిళలు

కొల్లూరులో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కార్యక్రమంలో బాలిగనాంచారమ్మ, యు.లక్ష్మి తిరుపతమ్మ, ఎం.నవ్య, ఎమ్.ప్రావీణ్య, బొడ్డు నాగమల్లేశ్వరి, దాసరి సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరు: ప్రజా చైతన్య యాత్ర ద్వారా గ్రామాల్లో వెలుగు చూసిన సమస్యలపై మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహారావు, డిప్యూటీ తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావుకు సమస్యలపై సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్, కొల్లూరు మండల కార్యదర్శి వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు. గాజులంక, పోతర్లంక రెవెన్యూ పరిధిలో అనేక సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న పొలాలకు పాస్ పుస్తకాలు లేకపోవడం వలన విపత్తు వచ్చినప్పుడు వారికి నష్ట పరిహారం రావడం ఇబ్బందులుగా పడుతున్నారని తెలిపారు. గాజులంక ఇసుక క్వారీలో యంత్రాలతో కాకుండా కార్మికుల ద్వారా క్వారీ నడిపించాలన్నారు. జువ్వల పాలెం ఇసుక క్వారీని వెంటనే తెరిపించాలని, గ్రామాల్లో దళితువాడలకు స్మశాన స్థలాలను కేటాయించాలని కోరారు. గతంలో వచ్చిన వరదల వల్ల జిల్లా ఆర్ అండ్ బి రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని వెంటనే మరమ్మతులు చేపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండలం నాయకులు టి.సురేష్, పి.నాగమల్లేశ్వరరావు, నాయకులు టి.మరియారావ్, అగ్గి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వేటపాలెం: ఎన్ని ప్రభుత్వాలు మారినా గిరిజనుల తలరాతలు మారటం లేదని చీరాల ఏరియా సిపిఎం పార్టీ కార్యదర్శి నలతోటి బాబురావు విమర్శించారు. మంగళవారం తహశీల్దార్‌కు రామన్నపేట, వేటపాలెం గిరిజనులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వోదయ కాలనీ, సమైక్య నగర్ ప్రాంతాలలోని ప్రజలు నిరక్షరాసులుగా, తరతరాలుగా కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. ఒకే ఇంటిలో కాపురాలు ఉంటున్న రెండు, మూడు కుటుంబాలకు ఇంటి స్థలాలతో పాటు పక్కా ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. జీడిబట్టి కార్మికుల్లో చాలామందికి ఆధార్ కార్డులు లేవన్నారు. స్వాతంత్రం సిద్ధించి 75 ఏళ్లు గడిచినప్పటికిని వారి జీవన విధానం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు దుర్భర జీవితాలు గడపటానికి కారణం పాలకుల చేతగాని తనమేనని విమర్శించారు. ఈ ప్రాంతంలలో నీటికి కరువు లేకపోయినప్పటికీ తాగునీటి కోసం మహిళలు కిలోమీటర్లు దూరం నడిచి వెళ్లి మంచినీళ్లు తెచ్చుకుంటున్నారని చెప్పారు. అధికారులు కలుగజేసుకొని ఆయా ప్రాంతాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మచ్చ అయ్యప్ప రెడ్డి, కె.ఆంజనేయులు, గిరిజన మహిళలు డి.లక్ష్మి, ఈ.నాగేశ్వరి, సిహెచ్ వెంకటేశ్వరమ్మ, సిహెచ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులు ఐక్యంగా పోరాడాలి

ప్రజాశక్తి-బాపట్ల

ఆటో కార్మికులు కుల, మత, ప్రాంతీయ బేధాలు విడనాడి సమస్యలపై ఐక్యంగా పోరాడాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య అన్నారు. మంగళవారం పట్టణంలో అంబేద్కర్ భవన్లో జరిగిన బాపట్ల పాత బస్టాండ్ ఆటో యూనియన్ 16వ మహాసభలో ఆయన మాట్లాడారు. గంగయ్య మాట్లాడుతూ మోటారు వాహన చట్టాలను ప్రభుత్వాలు కఠిన తరం చేశాయని ఈ చట్టాల వల్ల ప్రతి ఆటో కార్మికుడు ఏదో ఒక సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ట్రాన్స్‌పోర్టు రంగం ప్రైవేటు పరం చేయడంతో కార్మికులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. మోటరు వాహనాల చట్టాలపై రాబోయే రోజుల్లో ఆటో కార్మికులు సమిష్టిగా సమస్యలపై స్పందించి ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.తిరుమలరెడ్డి, చేతి వృత్తిదారుల సంఘం

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గంగయ్య

జిల్లా కన్వీనర్ బి.కొండయ్య, సిఐటియు సీనియర్ నాయకులు కోటేశ్వరరావు, పట్టణ నాయకులు కె.శరత్, బుచ్చిరాజు, శ్రీనివాసరావు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

బాపట్ల పాత బస్టాండ్ ఆటో వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్షులుగా కర్రి శ్రీనివాసరావు, కార్యదర్శిగా రామకృష్ణ, కోశాధికారిగా వీరాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చిరుధాన్యాల ఉత్పత్తులపై అవగాహన

ప్రజాశక్తి-బాపట్ల

మహిళలు చిరుధాన్యాల సేద్యంతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ అగ్రికల్చర్ చెరుకూరి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం బాపట్ల వ్యవసాయ కళాశాలలో జన్యుశాస్త్రం, వృక్ష ప్రజనన విభాగం ఆధ్వర్యంలో సేంద్రీయ చిరుధాన్యాల ఉత్పత్తులు విలువ ఆధారిత ఆహార పదార్థాల తయారీపై మహిళలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పూర్వకాలంలో ఈ చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను తీసుకోవడం వలన మన పూర్వీకులు చాలా పుష్టిగా, ఆరోగ్యంగా ఉండేవారన్నారు. ప్రస్తుత కాలంలో వీటి వినియోగం తగ్గిందన్నారు. మధుమేహం ఉన్నవారికి చిరుధాన్యాల ఆహార పదార్థాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ టి.ప్రసున రాణి, కంట్రోలర్ ఆఫ్

మహిళలకు చిరుధాన్యాల విత్తనాల అందజేస్తున్న దృశ్యం

ఎగ్జామినేషన్ సంపత్ కుమార్, జన్యు శాస్త్ర విభాగం ప్రొఫెసర్ హెడ్ లాల్ అహ్మద్, వ్యవసాయ శాస్త్ర ఆచార్యులు కే.శ్రీనివాసులు, ఎం.సురేష్ కుమార్, కీటక శాస్త్ర ఆచార్యులు టి.మధుమతి, వృక్ష తెగుళ్ల శాస్త్ర సహాయ ఆచార్యులు ఎన్.కిరణ్ కుమార్, జి.వినయ్ కుమార్, పి.తుషార, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీడీపీవో విజయలక్ష్మి

అంగన్‌వాడీలు రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-వేమూరు

అంగన్‌వాడీలు విధిగా వారి వద్ద ఉన్న రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జి. విజయలక్ష్మి సూచించారు. వేమూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం అమర్తలూరు ప్రాజెక్టు సమావేశం సీడీపీవో విజయలక్ష్మి, ఏసీడీపీవో విజయరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు పిల్లల హాజరు శాతాన్ని పెంపొందించుకోవాలన్నారు. కేంద్రాల పరిధిలో చిన్నారులను ఎప్పటికప్పుడు బరువులు తీసుకుంటూ వారికి ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యే పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అలాగే గర్భిణీ, బాలింతలకు తీసుకోవాల్సిన చర్యలు కూడా ఆమె అంగన్‌వాడీలకు వివరించారు. ప్రముఖ వైద్యులు డి.శారద పాల్గొని మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల ఎదుర్కొంటున్న సమస్యలు, అవి రాకుండా ముందుగా తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఆరోగ్యంతో పాటు మహిళలు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లు తద్వారా ఎదురయ్యే క్యాన్సర్ వంటి కారకాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్లు శాంతిశ్రీ, జె.వి.రమణమ్మ, సంపూర్ణ, నాగరాజకుమారి, శకుంతల, సునీత, మాధవి, అమృత, ఫజరున్నీసా, విజయలక్ష్మి, యోగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం ఫుల్..వసతులు నిల్

- ఇదీ యర్రగొండపాలెం

వ్యవసాయ మార్కెట్ కమిటీ తీరూ తెన్నూ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం వ్యవసాయ మార్కెట్ కమిటీ సేవలు అన్నదాతలకు అందని ద్రాక్షగా మారాయి. ఈ మార్కెట్ యార్డు పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్ యార్డుకు ఆదాయం పుష్కలంగా ఉన్నా తమకు అండ లభించడం లేదని అన్నదాతలు పెదవి విరుస్తున్నారు.

2012 నవంబర్ 24న మార్కాపురం మార్కెట్ యార్డు నుంచి విడదీసి యర్రగొండపాలెంలో కొత్తగా మార్కెట్ యార్డును ఏర్పాటు చేశారు. ఐతే అప్పటి నుంచి యర్రగొండపాలెంలోని మార్కెట్ యార్డు పేరుకే అన్న చందంగా మారింది. రైతులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. గోడౌన్ కోసం స్థలం కేటాయించినా నిధులు మంజూరు కాకపోవడంతో తీవ్ర జాప్యం జరిగింది. మార్కెట్ యార్డు అందుబాటులోకి వచ్చి 12 ఏళ్లు గడిచినా గోదాములు నిర్మించకపోవడం పట్ల రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డులో ప్రభుత్వం మార్కెట్ యార్డుకు 3.68 ఎకరాల స్థలం కేటాయించారు. ఆ స్థలంలో రూ. 10 లక్షలతో నిర్మాణం మొదలు పెట్టిన ప్రహరీ నిర్మాణం అప్పట్లోనే అర్ధాంతరంగా నిలిచిపోయింది. ఎట్టకేలకు పూర్తి చేశారు. కార్యాలయ నిర్మాణం, గోడౌన్‌లు, ప్లాట్‌ఫాం నిర్మాణానికి రూ. 35 లక్షలతో పలు పర్యాయాలు ప్రతిపాదనలు పంపినా ఫలితం లేకుండా పోయింది. ఎట్టకేలకు కార్యాలయం నిర్మాణం పూర్తి చేసుకున్నారు. ఓపెన్ ప్లాట్ ఫాం పనులు పూర్తయ్యాయి. కవర్డ్ ప్లాట్ ఫాం పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి.

యర్రగొండపాలెంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం

పంటలతో రాబడి వస్తున్నా..

యర్రగొండపాలెం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఐదు మండలాల్లో ఎక్కువగా బత్తాయి, బొప్పాయి, నిమ్మ, పత్తి, కంది, ధాన్యం పంటలు సాగవుతున్నాయి. పంట ఉత్పత్తుల ద్వారా మార్కెట్ యార్డుకు శిస్తు రూపంలో ఏటా ఆదాయం పెరుగుతుంది. ఈ ఏడాది రూ.కోటి 25 లక్షలు టార్గెట్ కాగా ఇప్పటి వరకు మార్కెట్ యార్డుకు రూ.70 లక్షల ఆదాయం వచ్చింది. ఆ మేరకు వసతులు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాలు, రైతులకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. గోదాముల వసతి లేకపోవడంతో అన్నదాతలు మార్కెట్‌లో ధర లేనప్పుడు సరుకును నిల్వ ఉంచుకునే అవకాశం లేదు. రైతులు పంట ఉత్పత్తులను ఇళ్లలో ఉంచుకోలేక తక్కువ ధరలకే అమ్ముకోవాల్సి వస్తోంది. గోదాము ఉంటే రైతు బంధు పథకం ద్వారా రుణ సౌకర్యం కల్పించే అవకాశం ఉంటుంది. మార్కెట్ యార్డుకు గోదాములు లేకపోవడంతో రైతులు రైతు బంధు పథకం పొందలేక పోతున్నారు. గోదాములను నిర్మించి మార్కెట్ యార్డులో సౌకర్యాలు కల్పిస్తే 100 గ్రామాల రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది.

గోడౌన్‌లు లేకపోవడంతో ఇబ్బందులు

దుగ్గినేని శివయ్య, రైతు, వాదంపల్లి

పంటలను నిల్వ ఉంచుకునేందుకు యర్రగొండపాలెం మార్కెట్ యార్డులో గోడౌన్‌లు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతంలోని ప్రైవేటు కోల్డ్ స్టోరేజీలను రైతులు ఆశ్రయించాల్సి వస్తోంది. ఉత్పత్తులు నిల్వ ఉంచేందుకు అవకాశం లేకపోవడంతో రైతులు తమ పంటలను తక్కువ ధరలకు అమ్ము కుంటున్నారు.రైతు బంధు పథకాన్ని పొందలేకపోతున్నారు.

మార్కెట్ యార్డులో సౌకర్యాలు కల్పించాలి

బోయలపల్లి దాసు, రైతు, ఒడ్డుపాలెం

యర్రగొండపాలెం మార్కెట్ మార్కెట్ యార్డులో రైతులకు ఉపయోగపడే విధంగా సౌకర్యాలు కల్పించాలి. పూర్తి స్థాయిలో భవన సదుపాయం కల్పించాలి. గోడౌన్ లను నిర్మించి రైతుల ఉత్పతుల నిల్వ ఉండేలా చూడాలి. ఉత్పత్తులకు గిట్టు బాటు ధర వచ్చే వరకు రుణాలు ఇచ్చి ఆదుకోవాలి.

గోడౌన్లు నిర్మించాలి

షేక్ చిన్నఖాసిం, మార్కెట్ యార్డు కమిటీ కార్యదర్శి,

వ్యవసాయ మార్కెట్‌కు గో డౌన్లు లేకపోవడంతో రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు. గోడౌన్‌లు నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పం పాం.. నిధులు మంజూరు కాగానే నిర్మాణాలు ప్రారంభి స్తాం. అన్ని సౌకర్యాలు సమకూరనున్నాయి.

27న సర్పంచుల సమావేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా పంచాయతీ సర్పంచుల సంఘం ప్రత్యేక సమావేశం ఈ నెల 27న ఉదయం 11 గంటలు సంతపేట పంచాయతీరాజ్ అతిథి గృహంలో నిర్వహిస్తున్నట్లు సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి తెలిపారు. సంఘం కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. సమావేశంలో సర్పంచుల బిల్లులు చెల్లించుటకు సహకరించకుండా వేధిస్తున్న కార్యదర్శులు పై చర్చించి కలెక్టర్, పిఆర్ కమిషనర్‌కు పిర్యాడు చేస్తామన్నారు. ఉపాధి హామీ పనులలో వెండర్ విధానం రద్దు, వేసవి గ్రామాల్లో మంచినీటి ఎద్దడి, జలజీవన్ మిషన్ అమల్లో అధికారుల నిర్లక్ష్యం, బకాయి గౌరవ వేతనం విడుదల, సర్పంచులపై డిపిఒ వేధింపులు, చెక్ పవర్ తొలగింపులు వంటి అంశాలపై సమగ్ర చర్చ జరుగు తుందన్నారు అనంతరం కలెక్టర్‌ను కలసి సమస్యలు వివరించనున్నట్లు వీరభద్రాచారి తెలిపారు.పెండింగ్ బిల్లులు ఉన్నవారు తగిన వివరాలతో సమావేశానికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం నాయకులు బి.రాము యాదవ్, మన్నం శ్రీనివాస్, ప్రభాకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న మేయర్ సుజాత

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఈ నెల 29న ‘ శ్రీ విశ్వావసు నామ ఉగాది వేడుకలు’ జయప్రదం చేయాలని శ్రీకష్ణదేవరాయ సాహిత్య సాంస్కతిక సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. ఉగాది మహోత్సవానికి సంబంధించిన కరపత్రాన్ని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత తన కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలుగువారికి అత్యంత ప్రధానమైన ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది ప్రముఖ సాహితీవేత్తలకు కుర్రా కోటి సూర్యమ్మ స్మారక పురస్కారం అందిచడం, కవి సమ్మేళనాలు, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీకష్ణదేవరాయ సాహితీ సంస్థ కార్యవర్గాన్ని అభినందించారు. సంస్థ అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ స్థానిక కాపు కళ్యాణ మండపంలో ఈనెల 29న ఉదయం 9.30 గంటల నుంచి పంచాంగ శ్రవణంతో శ్రీ విశ్వావసు నామ ఉగాది కవితా మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ అధ్యక్షుడు ఈదుపల్లి గుర్నాథరావు, కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావు, ప్రముఖ ఇఎన్‌టి వైద్యులు డాక్టర్ నారపుశెట్టి శ్రీనివాసరావు, మున్సిపల్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య ,వివిధ సంస్థల ప్రతినిధులు అనుమల మహేంద్ర కుమార్, మద్దులూరి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

కేన్సర్ కేంద్రాన్ని స్థాపించాలి

కేంద్ర మంత్రిని కోరిన ఎంపీ మాగుంట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్‌లో తృతీయ కేన్సర్ కేంద్రాన్ని స్థాపించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. పార్లమెంట్‌లో ప్రశ్నోత్తరాల సమయంలో ఎంపీ మాట్లాడుతూ కేన్సర్ రోగుల మెరుగుదల - జీవన నాణ్యత పెంపుదలకు అత్యాధునిక సౌకర్యాలు చికిత్సలు అందించే తృతీయ కేన్సర్ కేంద్రం రాష్ట్రంలో లేకపోవడంతో రోగులు చాలా మంది ఖరీదైన వైద్యం పొందలేక బాధపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాలల ద్వారా త్వరితగతిన రోగ నిర్ధారణ చేసి ఉచిత నివారణ సేవలు అందించేందుకు ఎన్‌డిఎ కూటమి క్రియాశీలకంగా పనిచేస్తుందన్నారు. కేన్సర్ రోగ నివారణ ఒక్కటే సరిపోదని, చికిత్సకు మౌలిక సదుపాయాలు చాలా ముఖ్యమని, తతీయ కేన్సర్ కేంద్రాలు కీలకమన్నారు. కేన్సర్ కేంద్రం లేకపోవటం తో రోగులకు సమగ్ర సంరక్షణకు ఆరోగ్య సంరక్షణ ప్రదాతల సామర్థ్యాన్ని అడ్డుకుంటుందన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివ ప్రసాద్ రెడ్డి

ఎన్నికల్లో పోటీ చేయకుండా

కుట్ర చేస్తున్నారు....

- బూచేపల్లి ధ్వజం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

తమ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయనీకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని వైసిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు. ఒంగోలు జైల్‌లో రిమాండ్‌లో ఉన్న త్రిపురాంతకం మాజీ ఎంపిపి ఆళ్ల ఆంజనేయరెడ్డిని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలసి మంగళవారం పరామర్శించారు. అనంతరం జైలు వద్ద బూచేపల్లి మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఉపఎన్నికల్లో భాగంగా త్రిపురాంతకం ఎంపీపీగా పోటీ బరిలో ఉన్న మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డిపై అక్రమంగా కేసు బనాయించి జైలుకు పంపినట్లు ఆరోపించారు. తమ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసినా, ప్రలోభ పెట్టినప్పటికీ వారు ఎవరికీ భయపడి పార్టీలు మారే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అక్రమ కేసులు బనాయించి జైళ్ళ లో పెట్టినా, రాజకీయ వేధింపులకు గురి చేసినా తమ కార్యకర్తలు భయపడరని ఆయన పేర్కొన్నారు. తమ పార్టీ లీగల్ టీం బెయిల్‌కు దరఖాస్తు చేశారని, చట్టపరంగా ప్రత్యర్థులను ఎదుర్కొంటామని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ ఎన్ని అక్రమాలకు పాల్పడినా ఎన్నికల్లో తప్పక తామే విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మహిళల ఆత్మ రక్షణపై అవగాహన

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

మహిళలు తమ ఆత్మరక్షణపై అవగాహన కలిగి ఉండాలని ఎఎస్‌పి (ఎఆర్) అశోక్ బాబు తెలిపారు. పేర్నమిట్టలోని శ్రీ ప్రతిభ - శ్రీ గురుదత్త విద్యాసంస్థల విద్యార్థినులకు ఆత్మరక్షణపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి మాట్లాడుతూ చదువు, సంపద, సంస్కతులపై ఎంత ఆసక్తి ఉందో అదే ఆసక్తిని ఆత్మ రక్షణపై కూడా చూపాలన్నారు. టెక్నాలజీ పెరిగేకొద్దీ నేరప్రవత్తి కూడా పెరుగుతుందిన్నారు. చైన్ స్నాచింగ్, కిడ్నాప్, అత్యాచారాల లాంటి నేరాలు రోజు రోజుకు పెరుగుతున్నట్లు తెలిపారు. సైబర్ నేరాల సంఖ్య పెద్ద ఎత్తున పెరుగుతుందన్నారు. ఈ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ సిఐ యు. సుధాకర్ మాట్లాడుతూ శక్తి యాప్ ద్వారా పోలీస్ శాఖ మహిళలకు కల్పిస్తున్న భద్రత గురించి వివరించారు. కరాటే ద్వారా మహిళల తమ ఆత్మరక్షణకు ఉపయోగించే వివిధ ప్రక్రియలను ట్రైనర్ శ్రీనివాసరెడ్డి, జయశ్రీ ప్రయోగాత్మకంగా నేర్పించారు. కళాశాల చైర్మన్ శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థినులు విద్య ద్వారా సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని తెలిపారు. అనంతరం కరాటే శిక్షకులు శ్రీనివాసరెడ్డి,జయశ్రీని ప్రతిభ విద్యా సంస్థల చైర్మన్ నల్లూరు వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు , మహిళా ఎస్ఐ అనిత, కళాశాల ప్రిన్సిపల్స్ మరియు అధ్యాపక, అధ్యాపేకతర సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఎస్‌పి అశోక్ బాబు

జగన్‌ను కలిసిన బూచేపల్లి

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి మాజీ ముఖ్యమంత్రి, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్ రెడ్డితో పలువురు నేతలు చర్చించారు. తాడేపల్లిలో వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తదితరులు జగన్మోహన్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు మార్కాపురం,త్రిపురాంతకం ఎంపీపీల ఎన్నిక సందర్భంగా నమోదైన అక్రమ కేసులు, రాజకీయ ప్రతిష్టంబనపై చర్చించారు.ఈ సమావేశంలో వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వర రావు, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్, వైసిపి ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మార్కాపురం ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు, , కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ. మార్కాపురం, త్రిపురాంతకం మండలాల ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



జగన్‌తో బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ

రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా కార్యదర్శి ఆదిలక్ష్మి

గ్రంథాలయంలో రికార్డుల తనిఖీ

ప్రజాశక్తి-తాళ్ళూరు

స్థానిక శాఖా గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి మంగళవారం తనిఖీ శారు. రికార్డులు అన్నిటినీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్67గంథాలయ సభ్యుల సంఖ్య పెంచాలని, సెస్ వసూలు చేయడానికి కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తాళ్లూరు గ్రంథ పాలకురాలు విజయకుమారి పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం చేస్తున్న దాతలు

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పొనుగోటి పిచ్చిరెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కురిచేడు రోడ్‌లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమం లో వృద్ధులకు అన్నదానం, పండ్లు, టవళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా వారి భార్య గాలెమ్మ, కుమారులు ఆంజనేయులు, కోడలు రాధా అనంతరెడ్డి, కోడలు పల్లవిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కోడలు లీలావతి, మనవళ్లు, మనవరాలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడ ప్రజాదర్బార్

ప్రజాశక్తి-దర్శి

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 26న బుధవారం తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం కార్యాలయ వర్గాలు మంగళవారం తెలిపారు. దర్శి పట్టణంలోని చౌటపాలెం రోడ్డులోని ఆర్‌అండ్‌బి బంగ్లా ప్రాంగణంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని తెలిపారు. సమస్యలు ప్రజలు నేరుగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని కలసి వివరించవచ్చని సూచించారు. నియోజకవర్గ ప్రజలు ప్రజాదర్బార్‌కు తరలివచ్చి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికు కృషి చేస్తారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి లోకేష్‌బాబు స్ఫూర్తితో ప్రజాసమస్యల పరిష్కార దిశగా నిర్వహించే ప్రజాదర్బార్‌ను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

ఇంటింటి సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

క్రిస్టియన్ పాలెంలో ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-దర్శి

ఇంటింటికి రెవెన్యూ ప్రోగ్రాం 7వ రోజు నగర పంచాయతీలోని క్రిస్టియన్‌పాలెం 3వవార్డులో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ బి శ్రీనివాసరావు, విఆర్‌ఓ శ్రీనివాసరావు, మురళి, సుధాకర్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి ఉషారాణి

ప్రజాశక్తి - దొనకొండ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఉషారాణి

వేసవిలో గ్రామాల్లో ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా అధికారులు అందుబాటులో ఉండి తగిన చర్యలు చేపట్టాలని ఎంపీపీ ఉషారాణి సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి ఉషారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు గ్రామాల్లో ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టాలని అన్నారు. సమావేశాల్లో అధికారుల సమక్ష్యంలో సమస్యలు ప్రస్తావిస్తే పరిష్కరంకు తగిన చర్యలు చేపట్టే అవకాశం ఉందన్నారు. అనంతరం అన్నీ శాఖలకు చెందిన అధికారులు వారి శాఖల పరిధిలో ప్రభుత్వం నిర్వహించే పథకాల గురించి వివరించారు. మండలంలోని కొచ్చర్లకోట పంచాయితీ పరిధిలోని ఆరు గ్రామాలకు చెందిన ప్రజలు నెల రోజులుగా సాగర్ నీళ్ల సరఫరాకాక, ట్యాంకర్ల నీరు త్రాగలేక దాహార్తితో అల్లాడుతున్నారని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు సమాదానం చెప్పలేక పోతున్నామని అన్నారు. అదే పంచాయితీలోని సిద్దాయిపాలెం ఎంపీటీసీ అంటోనిబాబు మాట్లాడుతూ ట్యాంకర్లతో నీరు సరఫరా చేసే వారే సాగర్ జలాల పంపిణీకి అడ్డుపడు తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. అధికారులు విచారించి కనీసం నాల్గురోజులకు ఒకసారైనా సాగర్ జలాలు సరఫరా చేస్తే ప్రజలకు ఇబ్బంది ఉండదని తెలిపారు. దొనకొండ, బేతేల్‌పురంలో రెండు డీప్‌బోర్లు పనిచేయటం లేదని అన్నారు. సాగర్‌నీటి ట్యాంకులు ఏళ్ల తరబడి క్లీనింగ్‌కు నోచుకోక ప్రజలు మంచినీటి సమస్యతో సతమతం అవుతున్నారని వాపోయారు. అందుకు స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి సమాదానమిస్తూ పైప్‌లైన్ మరమ్మత్తుల కారణంగా నీటి సరఫరాకు అంతరాయం కలిగిందని తెలిపారు. రెండురోజుల్లో నీటిసరఫరా చేయిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఆదాం షఫీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిద శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి-తాళ్ళూరు

మాట్లాడుతున్న ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు

అధికారులు ప్రజలకు అవసరమ్యే పథకాలు, నమచారాన్ని ముందుగా ప్రజాప్రతినిధులకు తెలిపి ప్రజలను అప్రమత్తం చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశపు మందిరంలో మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్యపై ఎంపీటీసీలు తమకు అవసరమైన బోర్లను తక్షణం మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని కోరారు. అధికారులు ప్రజాప్రతినిధుల పట్ల వివక్ష చూపకుండా సమస్య గురించి సానుకూలంగా విని అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. తహశీల్దార్ విఆర్‌ఒలను సాయంత్రం వేళల్లో మాత్రమే కార్యాలయాలకు వచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. నచివాలయంలో మూమెంట్ రిజిస్టర్ ఖచ్చితంగా అమలు చెయ్యాలని కోరారు. జెడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ వ్యవస్థ మంద కొడిగా పని చేస్తుందని, రైతులకు తగిన న్యాయం చెయ్యాలని కోరారు. వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రైతులకు పాస్ బుక్ మార్పు పనులు సైతం నక్రమంగా కావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులకే పనులు జరగక పోతే ఇక సామాన్యుల పరిస్థితి ఎమిటిని ప్రశ్నించారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు, వితలా పురం సర్పంచ్ మారం ఇంధ్రసేనారెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పనుల్లో సర్పంచుల ప్రాధాన్యత లేకుండా వారికి తెలియకుండా పనులు చేస్తున్నారని అన్నారు. కూలీల సంఖ్య మందకొడుగా ఉందన్నారు. ఇలాగే పనులు చేస్తే సర్పంచ్‌లు ఎవరూ సహకరించరని అన్నారు. నాగంబొట్లపాలెం సర్పంచ్ చిమటా సుబ్బారావు ఉపాధి హామీ బిల్లులు సకాలంలో రావటం లేదని అన్నారు. మల్కాపురం సర్పంచ్ వలి మాట్లాడుతూ గత రెండేళ్ళ నుండి మ్యుటేషన్ సమస్య ఒక రైతుకు ఉందని సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కొర్రపాటివారిపాలెం సర్పంచ్ శ్రీదేవి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ నిధులతో బోర్లు వేసి వాటిని కొందరు తమ అవసరాలకు వాడుకుంటున్నారని, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకుని ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని కోరారు. బొద్దికూరపాడు ఎంపీటీసీ బాలకొటయ్య మాట్లాడుతూ అనేక మంది వాగు పోరంబోకు స్థలాలు బాగు చేసుకుని పంటలు సాగు చేస్తున్నారని, వాటికి పట్టాలు ఇవ్వాలని తహశీల్దార్‌ను కోరారు. తురకపాలెం సర్పంచ్ గురువారెడ్డి మాట్లాడుతూ పంచాయితీ స్థలంలో నివేశన పొజిషన్ విషయంలో గ్రామ కార్యదర్శి, విఆర్‌ఓలు తమ పరిధి కాదంటే తమ పరిధి కాదని తప్పించుకుంటు న్నారని అన్నారు. దీంతో తహశీల్దార్ సంజీవరావు మాట్లాడుతూ గ్రామ కంఠం వరకు పంచాయితీ పరిధి అని, పొజిషల్ అవసరమైతే తాము అందిస్తామని చెప్పారు. తెల్లరేషన్ కార్డుల ఇకెవైసి చేయించాలని చెప్పారు. రీ సర్వే భూముల విషయంలో రైతులు సహక రించాలని కోరారు. ఎంపిడిఓ దార హనుమంతరావు పలు చట్టాలను సభదృష్టికి తెచ్చారు. అయితే ప్రజల అవసరార్థం పని చేస్తామని తెలిపారు. తాగు నీటి నమన్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. పశువైద్యాధికారి ప్రతాప్‌రెడ్డి, వైద్యాధికారి షేక్ ఖాదర్, మస్తాన్‌బి, వైద్యులు మౌనిక, ఎఇ హనుమంతరావు, వాలి, ఎంఇఒ జి సుబ్బయ్య, ఎపీఓ మురళి వారి శాఖల పురోగతిని వివరించారు. శాఖల వారిగా గైర్హాజరు అయిన వారికి నోటీసులు పంపి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ దార హనుంతరావును ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అదేశించారు.

ఎంపిడిఒ కార్యాలయంలో జెడ్‌పి సిఇఒ తనిఖీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

రికార్డులను పరిశీలిస్తున్న జడ్‌పిసిఇఒ చిరంజీవి

స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని జడ్‌పిసిఇఓ బి చిరంజీవి మంగళవారం తనిఖీ చేశారు. మండలంలో జరుగుతున్న వర్క్ ఫ్రం హెూమ్ సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలపై సమీక్షించారు. త్వరలో సర్వే పూర్తి చేయాలని సూచనలు, సలహాలు చేశారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తు న్నారా లేదా అని ఎంపిడిఓ ఈశ్వరమ్మను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ డి ఈశ్వరమ్మ, ఇఓఆర్ శ్రీదేవి, సిబ్బంది ఉన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

పిఎఫ్, జిఎల్ఐ నిధులు విడుదల పట్ల హర్షం

ప్రజాశక్తి-దర్శి

ఉద్యోగులు వారి అవసరాల కోసం, కుటుంబ పోషణ కోసం పిఎఫ్‌ల రూపంలో, ఎపిజిఎల్ఐ రూపంలో దాచుకుని అవసరం అయినప్పుడు ప్రభుత్వం ద్వారా ఆ నగదును తీసుకుని వాడుకుంటారని, కానీ గత ప్రభుత్వం ఉద్యోగులు దాచుకున్న సొమ్ము ఇతరాలకు ఖర్చు చేసి ఉద్యోగులకు నగదు బదిలీ చేయలేదని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను పేర్కొన్నారు. ఈ కారణంగా ఉపాధ్యాయులు చాలా ఇబ్బందికి గురి అయ్యారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రెండు నెలల క్రితం రూ.1200 కోట్లు, ఇప్పుడు రూ.6200 కోట్లు ఉద్యోగులకు చెల్లించడం ఉపాధ్యాయ, ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందాన్ని తీసుకు వచ్చిందని అన్నారు. యుటిఎఫ్ దర్శి డివిజన్ పక్షాన ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఇదే మంచి మనస్సుతో సిపిఎస్, ఉద్యోగుల డిఎ, అరియర్లు, 2023 జులై నుంచి రావలసిన డిఎలు, సరెండర్ లీవులు కూడా మంజూరు చేయాలని కోరారు. 12వ పిఆర్‌సి కమీషన్ వేసి ఈ లోపు మధ్యంతర భృతిని 30శాతం ప్రకటించాలని కోరారు. ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉండాలని, ఉద్యోగులు కూడా ప్రజల్లో ఒక భాగమని ప్రభుత్వాలు భావించాలని పేర్కొన్నారు. యాప్‌ల భారం తగ్గించి బోధనకే సమయం కేటాయించాలని కోరారు. బేసిక్ ప్రైమరీ స్కూల్స్ ఉంచుతూ మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, యుపి స్కూల్స్ కొనసాగించాలని, సిపిఎస్ అనే మహమ్మారిని రద్దు చేసి ఓపిఎస్‌ను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు కె శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి ఖాసిం, సహాధ్యాక్షులు అట్లూరి రామారావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తుమ్మల చెంచయ్య పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ

నిధుల దుర్వినియోగంపై విచారణ

ప్రజాశక్తి - దొనకొండ

దొనకొండ గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగం చేశారని ప్రిన్స్‌పల్ సెక్రెటరీకి పిర్యాదు చేయటంతో ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎల్‌పిఒ ఎన్‌విఎల్ హనుమంతరావు పంచాయితీ కార్యాలయంలో మంగళవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నిధులు దుర్వినియోగం జరిగిందనే పిర్యాదు మేరకు పంచాయితీ కార్యాలయంకు చెందిన పూర్తి రికార్డులు తీసుకెళ్లి తనిఖీ చేసి పూర్తి నివేధికను ఉన్నతాధికారులకు అందజేస్తామని అన్నారు. ముందుగా ఐదు నెలల క్రితం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కృష్ణమూర్తికి, గతంలో ఇన్‌చార్జిగా పనిచేసిన కార్యదర్శి డేవిడ్ రికార్డులు అప్పగించని విషయమై ఇరువురితో చర్చించి రికార్డులు వెంటనే అప్పగించాలని డేవిడ్‌ను ఆదేశించారు. సర్పంచ్ పరిపాలనా పరమైన కార్యక్రమాలకు సహకరించటం లేదని, దీంతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని కార్యదర్శి కృష్ణమూర్తి డిఎల్‌పిఒ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు సర్పంచ్ రత్నకుమారీ అందుబాటులో లేకపోవటంతో ఆమె భర్తను పిలిపించి పరిపాలన పరమైన అంశాల్లో సర్పంచ్ జోక్యం అవసరం లేదని కార్యదర్శి, సర్పంచ్ సమన్వయంతో ముందుకు సాగుతూ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శులతో పాటు సిబ్బంది ఉన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-అద్దంకి

రైతులకు విశిష్ట సంఖ్య తప్పనిసరి అని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు కె.ధనరాజ్ అన్నారు. మండలంలోని బొమ్మనంపాడు, జార్లపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ మండలంలో 9345 మంది పీఎం కిసాన్ లబ్ధిదారులు ఉన్నారని ఇప్పటి వరకు 7200 మంది మాత్రమే ప్రత్యేక గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. మిగిలిన రైతులు కూడా ఈ నెల 31 లోపు ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వీర శంకర్, ఆజాద్, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శనగ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కారంచేడు: మండలంలోని కేశవరప్పాడు, రంగప్పా నాయుడుపాలెం గ్రామాల్లో మంగళవారం నాడు శనగ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి కె.సుధీర్ బాబు మాట్లాడుతూ శనగ పంట కొనుగోలు కేంద్రాలు, నాయుడువారిపాలెం, దగ్గుబాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రారంభించినట్లు తెలిపారు. శనగప పంటకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరగా క్వింటాల్‌కు రూ.5,650గా నిర్ధారించారని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారులు బిందు మాధురి, రైతులు పాల్గొన్నారు.

పర్చూరు: మండలంలో అపరాలు సాగు చేసిన రైతులు తమ పంటలను తక్కువ ధరకు అమ్ముకోవద్దని ఏడీఏ మోహన్ రావు తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తపాలెం, చెరుకూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ అపరాల పంటలకూ ప్రభుత్వం మద్దతు ధర కల్పించిందని తెలిపారు. శనగలు క్వింటాకు

మాట్లాడుతున్న ఏడీఏ ధనరాజ్

రూ.5650, మినుములు రూ.7400, పెసరలకు రూ.8682 ధరలకు మార్క్‌ఫెడ్, సొసైటీల ద్వారా కొనుగోలు చేస్తారని చెప్పారు. పర్చూరు మండలంలో ఆడుసుమల్లి, గొల్లపూడి, అన్నంబోట్ల వారిపాలెం, వీరన్నపాలెం, బోడవాడ, లలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ కేంద్రాల్లో అపరాలు అమ్ముకోవాలని ఏడిఏ తెలిపారు. వ్యవసాయ అధికారులు కొత్తపాలెం గ్రామంలో సాగుచేసిన నూతన వంగడం అయిన పెసర పంటను సందర్శించి రైతులకు సూచలను ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఏవో రామ్మోహన్ రెడ్డి, నాగబాబు, ఆదర్శ గ్రామ రైతులు పాల్గొన్నారు.

పంగులూరు: పంగులూరు మండలంలోని పంగులూరు చిన్నమలవరం గ్రామాల్లో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ శాఖ అధికారి డి.సుబ్బారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ మొక్కజొన్నలో తేమ శాతం 14 గా ఉంచుకోవాలని తెలిపారు. మొక్కజొన్న కూసిన పంట విత్తనాలను పరిశీలించిన ఆయన తేమశాతం చూసి కొనుగోలు చేస్తారని ఆయన చెప్పారు. పంగులూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంకు శనగల కొనుగోలు కేంద్రం కేటాయించినట్లు చెప్పారు. శనగల తేమ శాతం 12గా ఉంచుకోవాలని రైతులు కోరారు. పొలం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా మార్చి 31వ తేదీ లోపు రైతులు రిజిస్ట్రేషన్‌ను రైతు సేవా కేంద్రం సిబ్బందిని కలిసి చేయించుకోవాలన్నారు.

ఇంకొల్లు: రైతులు వాణిజ్య పంటలైన మిరప, నల్లబర్లీ పొగాకు బదులు ప్రత్యామ్నాయంగా జొన్న, మొక్కజొన్న, ఎర్రజొన్న, నువ్వులు, కంది తదితర పంటలు సాగు చేసుకోవాలని ఇంకొల్లు ఏవో పి.ఆదినారాయణ అన్నారు. ఇంకొల్లులో క్షేత్రస్థాయిలో ప్రత్యామ్నాయ పంటల సాగు వ్యవసాయ క్షేత్ర దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ శనగ పంట కూడా ఎండు తెగులు ఎక్కువగా వస్తుందన్నారు. ఏళ్ల తరబడి శనగ పంట సాగు చేయటం వలన శనగ పంటలో ఎండు తెగులు తగులుతుంది అన్నారు. మిరప నల్ల తామర పురుగు నల్లితో తెగుళ్లతో పంట దిగుబడులు తగ్గుతున్నాయని, పొగాకు పంట కూడా ధరలు లేవని, దానికి తోడు మల్లె అధికంగా వచ్చి దిగుబడులు తగ్గుతున్నాయి అన్నారు. పచ్చిరొట్ట ఎరువు తయారీకి పొలాలలో పిల్లిపెసర, పెసర, జనుము, జీలుగా విత్తనాలు చల్లుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ వాటిని తొలకరిలో రాయితీపై రైతులకు అందించినట్లు తెలిపారు. యాంత్రీకరణ రాయితీలలో భాగంగా పవర్ టిల్లర్, తైవాన్స్ స్ప్రేయర్లు, రోటవేటర్లు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంకొల్లు ఎంపీటీసీ రావి పేరయ్య, హెచ్‌ఏవో శ్రీవిద్య, భరత్, రైతులు పాల్గొన్నారు.

యద్దనపూడి: మండలంలోని తనుబొద్దివారిపాలెం, మున్నంగివారిపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో మేరిమ్మ మాట్లాడుతూ వేసవి కాలంలో లోతు దుక్కులు దున్నుకోవాలన్నారు. దీని వలన పంటలకు నష్టం కలిగించే పురుగుల కొసస్టదసలు అధిక వేడికి లోనై చనిపోతాయని చెప్పారు. రైతులు వేసవి కాలం భూసార పరీక్షలు చేయించుకొనుటకు అనుకూలం కనుక భూసార పరీక్షలు చేయించుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ సుదర్శన, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మార్కెట్ ఆశీలు వసూళ్లకు వేలం

ప్రజాశక్తి-బాపట్ల

పట్టణ పరిధిలోని కూరగాయలు, చేపల మార్కెట్ ఆశీలు వసూలుకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వేలంపాట నిర్వహించారు. కూరగాయల మార్కెట్ ఆశీలు వసూళ్లకు జరిగిన వేలం పాటలో 26 లక్షల 92 వేలకు పట్టణానికి చెందిన జరీనా బేగం వేలం పాట ద్వారా దక్కించుకున్నారు. చేపల మార్కెట్ ఆశీలు వసూళ్లకు 5 లక్షల 15 వేలకు వేల్పూరి కోటేశ్వరరావు వేలం పాట ద్వారా దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వో జబ్బార్, ఆర్ఐ ఇమామ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏకకాలంలో పన్ను చెల్లిస్తే వడ్డీపై 50 శాతం రాయితీ

మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె పురపాలక సంఘం పరిధిలోని ఆస్తి పన్ను బకాయిలను ఏకకాలంలో ఈ నెలాఖరులోపు చెల్లించిన వారికి 50 శాతం వడ్డీ రాయితీ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న ఆస్తి పన్ను ఖాళీ స్థలాల పన్ను విషయములో ఉన్న బకాయిలను ఈ ఆర్థిక సంవత్సరం బకాయిలపై విధించిన వడ్డీ నో వన్ టైం సెటిల్మెంట్‌గా మాఫీ చేయడం జరిగినదని ఆయన తెలిపారు. పన్ను చెల్లించవలసిన చెల్లింపుదారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఒకేసారి ఈనెల 31వ తేదీలోగా చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని వడ్డీ రాయితీని పొందాలని కమిషనర్ కోరారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. పన్ను చెల్లింపుదారులు మున్సిపల్ కార్యాలయ ప్రత్యేక కౌంటర్‌లో కానీ, వార్డు సచివాలయంలో గాని ఆఫ్‌లైన్ ద్వారా చెల్లించవచ్చునని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. చెక్కుల ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చునని కమిషనర్ తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో ప్రతి కార్యకర్తకు న్యాయం

టీడీపీ ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

కూటమి ప్రభుత్వంలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు అన్నారు. మంగళవారం పెద్ద దోర్నాల పట్టణంలోని శివ సదన్ లో జరిగింది. పెద్ద దోర్నాల మండల పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించారు. కెఎస్-ఎస్ ద్వారా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ సాధికార సారధులను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కేడర్‌కు పిలుపునిచ్చారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారధి ఉంటారని వారికి ప్రభుత్వ కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు పార్టీ బలోపేతానికి సారధి కషి చేస్తారని తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలను సారథులు ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రతి కార్యకర్తకు తాను అందుబాటులో ఉంటానని చెప్పారు. కార్యకర్తకు ఏ కష్టం వచ్చిన ముందుండి ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు

మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్ బాబు

న్యాయం చేకూర్చడమే లక్ష్యమని వివరించారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల కుటుంబ సాధికారత సారథలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ సైనికుల వలె పనిచేసి ప్రజల్లో చైతన్యం నింపి జరగనున్న ప్రతి ఎన్నికల్లో టిడిపి విజయానికి కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిత్తూరి హారిక, షేక్ మాబు, ఇస్మాయిల్, బాషా, మౌలాలి, రఫీ, మంజూర్, ఖాన్, సమ్మద్, మల్లికార్జునరెడ్డి, మాబు, సుధాకర్‌రెడ్డి, దేవయ్య, సుబ్బారెడ్డి, కాశయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరం సంబం ధించి ప్రభుత్వ పాఠశాలల్లో 5 మరియు 8 వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు మంగళవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించి ఫలితాలను విడుదల వెల్లడించినట్లు మండల విద్యాశాఖ అధికారి బూదాటి సుధాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పోటీ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, అత్యున్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు అన్నారు. మంగళవారం పెద్ద దోర్నాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవం, ఫేర్‌వల్ ఫంక్షన్ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు మధ్యలోనే చదువును ఆపకుండా ఉన్నత విద్యను అభ్యసించేలా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించాలని చెప్పారు. మంచి మార్కులతో పాసై కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సావిత్రి, ఎస్‌బిఐ మేనేజర్ సురేష్, సర్పంచ్ చిత్తూరి హారిక, నాయకులు మల్లికార్జునరెడ్డి, మాబు, సుధాకర్‌రెడ్డి, దేవయ్య, సుబ్బారెడ్డి, కాశయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలిటి సెంటర్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

ఫర్టిలిటీ సెంటర్‌లో డిఎంహెచ్‌ఓ తనిఖీ

ప్రజాశక్తి-చీరాల

పట్టణంలోని చీరాల ఏరియా వైద్యశాల రోడ్డులో ఉన్న స్థానిక డాక్టర్ ప్రీతి ఫర్టిలిటీ సెంటర్‌ను డిఎంహెచ్‌ఓ డాక్టర్ విజయమ్మ మంగళవారం పరిశీలించారు. ఈ సెంటర్లో (ఐవీఎఫ్) టెస్ట్ ట్యూబ్ బేబీ ద్వారా సంతనం లేని దంపతులకు సంతాన సాఫల్యం కొరకు వైద్య సేవలు అందజేయడం జరుగుతుంది కావున అక్కడ చికిత్స విధానాన్ని పరిశీలించారు. ఆ సెంటర్ వైద్యురాలు డాక్టర్ ప్రీతిని ఫర్టిలిటీసెంటర్ నిర్వహణకు సంబంధించి పలు పరికరాలు, వాటి పనితీరు వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని పలు హాస్పిటల్స్‌ను ఆమె పరిశీలించారు.

వేతనాలు పెంచాలని వినతి

ప్రజాశక్తి-చీరాల

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్‌ని ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటి ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వరమ్మ, బి ఝూన్సీలు కోరారు. మంగళవారం మండలంలోని ఈపురపాలెం పంచాయతీలో ఉన్న పీహెచ్‌సిలో ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఎసి వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవికి ఆశా వర్కర్లు వినతిపత్రాన్ని అందజేశారు. ఆశ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలనీ, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పెన్షన్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరియు అనారోగ్యంతో చాలామంది ఆశా వర్కర్లు అర్ధాంతరంగా చనిపోతున్నారని వారికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ అని ఆశలుగా మార్పు చేయాలని దేశమంతా ఒకే రకమైన పరిస్థితులు ఉండాలన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

ఎక్సైజ్ కార్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-నగరం

మండల కేంద్రమైన నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయాన్ని బాపట్ల జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా నాలుగో విడత చలానా వివరాలను మరియు కార్యాలయ పరిధిలోని రికార్డులను విధిగా నిర్వహించాలన్నారు. స్టేషన్ పరిధిలోని కేసుల వివరాలు పరిశిలించారు. గత నెల మద్యం అమ్మకాలు మరియు మద్యం నిల్వలపై ఆరా తీశారు. లైసెన్సీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లైసెన్సుదారులు తప్పనిసరిగా ఏ4 షాపు నియమాలు పాటించాలన్నారు. షాపు బయట కానీ ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో వాటర్ పాకెట్స్ కానీ, గ్లాసులు కానీ కనిపించడానికి వీల్లేదన్నారు. సమయపాలన పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా ప్రతి రోజు క్యూ ఆర్ కోడ్ లను వచ్చిన కస్టమర్‌ల చేత స్కాన్ చేయించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్‌హెచ్‌ఓ మార్టురి శ్రీ రామ్ ప్రసాద్, లైసెన్సుదారులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డికెఎం రఫి

'తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్'

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి రఫీ డిమాండ్

ప్రజాశక్తి-మార్కాపురం

'తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్'లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫీ డిమాండ్ చేశారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మార్కాపురం డివిజన్ కమిటీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాల యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడు తున్నారన్నారు. ఉద్యోగులకు ఇస్తున్న వేతనం రూ.7,870 మాత్రమే నన్నారు. కనీస వేతనం అమలు చేయా లన్నారు. రూ.26 వేల వేతనం ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి 31 నాటికి ఎంప్లాయిస్ టెండరు ముగు స్తున్నదని, కొత్త టెండర్లలో తిరిగి పాతవారిని కొనసాగించాలని ప్రభుత్వానికి తెలియ జేశారు. ఉద్యోగుల పిఎఫ్ సమస్యలు పరిష్కరిం చాలన్నారు. పిఎఫ్‌కు సంబంధించిన ప్రభుత్వ షేర్‌ను ఉద్యోగుల పిఎఫ్ ఖాతాలో జమ చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులందరూ ఐక్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మీనిగ విజయ్ కుమార్, వి.ఆర్.గంగయ్య, ఎస్‌.కె. రాజు, సిహెచ్.కొండ ఆంజనేయులు, భోగం హరి, భరత్, కాటంరాజు, ప్రతాప్ , తల్లీ బిడ్డ ఎక్స్ వాహనంలో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

డిఎస్‌సి పేరుతో మోసం చేస్తున్న ప్రభుత్వం

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

త్వరలో మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల అంటూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసగిస్తుందని డివైఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. వినాయకుడి పెళ్లి ఎప్పుడు అంటే రోజూరేపేనన్న చందంగా డిఎస్‌సి అంశంపై డిఎస్‌సి రేపే నంటూ ప్రభుత్వం మోసగిస్తుందని విమర్శించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఎల్‌బిజి భవన్‌లో డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి సభ మంగళవారం నిర్వహించారు. నగర ఉపాధ్యక్షుడు జి.శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు

కార్యదర్శి కెఎఫ్. బాబు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తొలి సంతకం డిఎస్‌సి నోటిఫికేషన్ సంతకం చేస్తామన్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 9 నెలలు అవుతున్నప్పటికీ దాని గురించి పట్టించుకోలేదన్నారు. తరువాత ఎస్‌సి వర్గీకరణ అని చెప్పారన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే అని చెప్పారన్నారు. తర్వాత మార్చిలో ఇని ,ఇప్పుడు ఏప్రిల్ అంటూ అభ్యర్థులను ఏప్రిల్ ఫూల్స్ చేయనున్నారని ఆరోపించారు. ప్రభుత్వ హామీ మేరకు డిఎస్‌సి ప్రకటించకుంటే అభ్యర్థులు ఆందోళన చేపడతారని హెచ్చరించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న గ్రూప్ 1,గ్రూప్ 2, పోలీస్ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు పి.దేవ, వాసు శ్రీను, వెంకట్ , డిఎస్‌సి అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

క్యూబాకు సహాయంగా విరాళాల సేకరణ

ప్రజాశక్తి-చీమకుర్తి

అమెరికా ఆంక్షల వలన ఇబ్బందులు పడుతున్న క్యూబాకు అండగా సిఐటియు ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం జరిగింది. మంగళవారం గ్రానైట్ కార్మికుల పని ప్రదేశంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కరోనా సమయంలో డాక్టర్లను పంపి మానవత్వాన్ని చాటుకున్న క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం ఆంక్షలు పెట్టి ఆ దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీసేలా ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. క్యూబాలో పరిశ్రమలకు ఉపయోగపడే పరికరాలు నిలిపివేయడం వల్ల పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి

విరాళాలు సేకరిస్తున్న సిఐటియు నాయకులు

కోల్పోయారన్నారు. ఇలాంటి పరిస్థితులలో సోషలిస్టు దేశమైనా క్యూబా కు ప్రపంచ కార్మిక వర్గం అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు బి వీరాంజనేయులు, గ్రానైట్ కార్మికులు పాల్గొన్నారు.

రెగ్యులర్ తహశీల్దార్లు లేక ఇక్కట్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లాలో వెనుకబడిన యర్రగొండపాలెం నియోజక వర్గంలో రెవెన్యూ కార్యాలయాలు అధికారులు లేక బోసిపోతు న్నాయి. దీంతో ప్రజలు తమ రెవెన్యూ సంబంధమైన పనుల కోసం నానా అవస్థలు పడు తున్నారు. ఇన్‌ఛార్జి అధికారులు ఎప్పుడు వస్తారో తెలియక కాళ్లరిగేలా కార్యాల యాల చుట్టూ తిరుగుతున్నారు.

యర్రగొండపాలెం తహశీల్దారు కార్యాలయం

అధికారులను నియమించాలని కోరుతున్నారు. అయితే ఈ ప్రాంతానికి రెవెన్యూ అధికారులు రావడానికి సైతం జంకుతుండడం గమనార్హం.

వైపాలెం నియోజకవర్గంలో..

యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని పెద్దారవీడు, పెద్దదోర్నాల, త్రిపురాంతకం మండలాల్లో రెగ్యులర్ తహశీల్దార్లు ఉన్నారు. యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా పెద్దారవీడు మండలానికి చెందిన శైలేష్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పుల్లలచెరువు మండలానికి మార్కాపురం తహశీల్దార్ చిరంజీవి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీంతో ఈ రెండు మండలాల్లో భూ సమస్యలు పరిష్క రించేందుకు అధికారులు కరువయ్యారు. నియోజకవర్గ కేంద్రమైన యర్రగొండపాలెం తహశీల్దార్‌గా రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాది నుంచి రెగ్యులర్ తహశీల్దార్‌లు వచ్చినా నాలుగు రోజులకే సెలవులు పెట్టుకొని వెళ్లడం లాంటివి చేస్తుండడంతో ఇన్‌ఛార్జి తహశీల్దార్ల చేతనే నెట్టుకొస్తున్నారు.

కొత్త ప్రభుత్వం ఏర్పడి పది నెలలవుతున్నా..

కొత్త ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతున్నా ఈ రెండు మండలాల్లో ఇప్పటికీ తహశీల్దార్లను నియమించుకోలేని పరిస్థితి నెలకొంది. ఇందుకు మితిమీరిన రాజకీయ జోక్యం కారణంగా తెలుస్తోంది. యర్రగొండపాలెం మండల తహశీల్దార్ ఇటీవలే సస్పెండ్ అయ్యారు. అంతకు ముందే పుల్లలచెరువు మండల తహశీల్దార్ సెలవుపై వెళ్లిపోయారు. ఇప్పటికి దాదాపు మూడు నెలలు పైగా అయిన ఫుటికీ కొత్తగా పుల్లలచెరువు వచ్చేవారు కరువయ్యారు. యర్రగొండపాలెం తహశీల్దార్ ఒక భూ వివాదం లో చిక్కుకొని సస్పెండ్ అయ్యారు. కానీ ఆ వివాదాన్ని అక్కడ నేతలు, అధికారులు కొందరు కావాలనే ఐరికించి సస్పెండ్ చేసే వరకు తీసుకెళ్లారని గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ఇన్ ఛార్జి తహశీల్దారే బాధ్యతలు నిర్వహించాల్సి వచ్చింది. సమస్యల తో వచ్చేవారితో అక్కడి అధికారులు తాము ఇన్‌ఛార్జులమే అని, రెగ్యులర్ అధికారి వచ్చాక మీ పనులు అవుతాయని అంటున్నారని రైతులు చెబుతున్నారు. అలాగే కొత్తగా ఎవరైనా అధికారులు రావాలన్నా రాజకీయ నేతల ఆంక్షలు, డిమాండ్లు చూసి భయంతో వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జోక్యం చేసుకొని యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాలకు రెగ్యులర్ తహశీల్దార్‌లను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

అభ్యర్థులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు

జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎపిపిఎస్‌సి పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. ఎపిపిఎస్‌సి పరీక్ష జరుగుచున్న ఒంగోలు లోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా సెంటర్‌ను జేసీ మంగళవారం తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ఎపిపిఎస్‌సి పరీక్షా కేంద్రాలవద్ద పోలీసు బందోబస్తు, వైద్య శిబిరాలు, తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. జిల్లాలో మొత్తం 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్కాపురంలోని కష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల, డాక్టర్ శామ్యూల్ జార్జ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఒంగోలులోని రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్స్, రైజ్ కృష్ణ సాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్, నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషల్ యాక్షన్

పరీక్షా కేంద్రంలో పరిశీలిస్తున్న జేసీ గోపాల కృష్ణ

ఇండియా సెంటర్, బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఉదయం 9.30 నుంచి 12 గంటలు వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటలు వరకు పరీక్ష జరుగుతుందని చెప్పారు. ఉదయం జరిగిన పరీక్షకు 797 మంది అభ్యర్థులను గానూ 372 మంది హాజరు కాగా 425 మంది గైర్హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 475 మంది అభ్యర్థులను కేటాయించగా 215 మంది హాజరు కాగా 260మంది గైర్హాజరైనట్లు తెలిపారు.